పంచ రంగుల ముద్రణ

శ్రీ రాఘవేంద్ర

# కార్తికపురాణము

## నెలరోజుల నిత్యవిధుల పట్టిక - కేదారేశ్వర - క్షీరాబ్ధి వ్రతములతో



www.srpublications.in

For e-books :
Kinige
https://kinige.com/

© పబ్లిషర్స్

2020

కార్తిక పురాణము

Karthika Puranamu

డా॥ కప్పగంతు రామకృష్ణ

Dr Kappagantu Ramakrishna

ప్రచురణ :

**ఎస్.ఆర్. పబ్లికేషన్స్**

దిట్టకవి రాఘవేంద్రరావు వీధి,

ఇన్నర్ రింగ్ రోడ్, (అంబాపురం),

విజయవాడ రూరల్ - 520012.

**Ph** : 0866 2436959, 2438959

**Cell** : 94948 75959, 94938 75959, 94928 75959

బ్రాంచి :

1-8-104,

అంబేద్కర్ కాలేజీ రోడ్,

చిక్కడపల్లి, హైదరాబాద్ - 500020.

**Cell** : 90324 28516

**మనవి :** ఈ పుస్తకం ఎటువంటి తప్పులు లేకుండా ప్రచురించటానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నాము. అయినా అక్కడక్కడ తప్పులు దొర్లి ఉండవచ్చు. అలాంటి దోషాలు మా దృష్టికి తెస్తే, మలి ముద్రణలో సరిచేయగలము. అంతేకాని, ఈ దోషాలకు బాధ్యత వహించజాలము.

కృత్తిక నక్షత్రం రోజున పూర్ణిమ వస్తుంది కాబట్టి ఈ నెలను 'కార్తిక' మాసం అంటారు.
'కార్తీకం' అని రాయకూడదు. చదవకూడదు.



# కార్తిక పురాణము

## 1వ అధ్యాయం



### శౌనకుడు మొదలైన మునులకు సూతుడు కార్తిక పురాణం చెప్పటం

అది నైమిశారణ్య ప్రాంతం. మొత్తం 12 సంవత్సరాల పాటు జరిగే అతి గొప్పదైన సత్రయాగం జరుగుతోందక్కడ. శౌనకుడు మొదలైన మునులకు సూత మహాముని పెద్ద దిక్కుగా ఉంటూ, సాయంత్రం వేళ పురాణాలు, పుణ్య పురుషుల చరిత్రలు వివరిస్తూ కాలం గడుపుతున్నాడు.

ఒక రోజున శౌనకుడు తదితర మునులందరూ సూతుడి దగ్గరకు వచ్చి నమస్కారం చేసి, కలియుగంలో మానవుల సమస్త పాపాలు పోగొట్టేది, మోక్షాన్ని ప్రసాదించేది అయిన కార్తికమాస మాహాత్మ్యాన్ని కూడా మీ ద్వారా తెలుసుకోవాలని అనుకుంటున్నాము. మా అభ్యర్థనను మన్నించి కార్తిక మాస వ్రత విశేషాలు, ఆ మాస మాహాత్మ్యాన్ని తెలియజేయ వలసింది' అంటూ ప్రార్థించారు.

మునుల కోరిక విన్న సూత మహర్షి వారికి గల ధర్మచింతనను గ్రహించి మరింత ఆనందానికి లోనయ్యాడు. కార్తికమాస మాహాత్మ్యాన్ని, ఆ వ్రత విశేషాలు, కథను చెప్పటం ప్రారంభించాడు.

### వశిష్ఠ మహర్షి జనక మహారాజుకు కార్తికమాస వ్రత ధర్మాలు బోధించటం

పూర్వం ఒక సందర్భంలో వశిష్ఠ మహర్షి గొప్ప యాగాన్ని చెయ్యాలని నిశ్చయించు కున్నాడు. యాగం చెయ్యటానికి అవసరమైన ద్రవ్యాలు, ఇతర అవసరాలకు తగిన ధనాన్ని జనకమహారాజు ద్వారా పొందాలని నిశ్చయించుకుని మిథిలా నగరానికి చేరుకున్నాడు. మహర్షికి జనకుడు సాదరంగా స్వాగతం పలికి, పాదపూజ చేసి, గురు సత్కారం చేశాడు. 'మహాత్మా! మీ రాక వల్ల నా రాజ్యం పావనమైంది. నేను, నా రాజ్య ప్రజలు అత్యంత పుణ్యాన్ని పొందాము. మీ పాద ధూళి సోకటం వల్లనే మా పాపాలన్నీ తొలగిపోయాయి. మహర్షీ! నేను మీకు చెయ్యగలిగిన సేవ ఏమిటో చెప్పండి' అంటూ వినయంగా అడిగాడు. అందుకు వశిష్ఠుడు ఎంతో సంతోషించి, తాను వచ్చిన కారణాన్ని వివరించి, యాగానికి తగిన అర్థ, అంగ బలాన్ని సమకూర్చమని మహారాజును అడిగాడు. జనకుడు ఎంతో

**కార్తికమాసం ఆదివారాల్లో సూర్యోపాసన ఉత్తమ ఫలితాలనిస్తుంది.**



## 2వ అధ్యాయం



### కార్తీక సోమవార వ్రత మహిమ

వశిష్ఠ మహర్షి జనకమహారాజుతో ఈవిధంగా చెబుతున్నాడు. మహారాజా! మనస్సు చేత కాని, వాక్కు చేత కాని, కర్మ చేత కానీ చేసిన పాపాలన్నిటినీ పోగొట్టే శక్తి కార్తికమాస వ్రతానికి ఉంది. త్రికరణశుద్ధిగా ఈ వ్రతాన్ని ఆచరించినవారు తప్పనిసరిగా కైలాసాన్ని చేరుకుంటారు. కార్తికమాసంలో అన్ని రోజుల్లోనూ సోమవారానికి మరింత ప్రత్యేకత ఉంది. ఈ మాసంలో వచ్చే ఏ సోమవారం రోజున అయినా సరే శాస్త్రవిధానంగా స్నాన, జప, తర్పణ, దానాలు చేసినవారికి వెయ్యి అశ్వమేధ యాగాలు చేసిన పుణ్యం లభిస్తుంది.

సోమవార వ్రతం ఆరు రకాలు చేయవచ్చు. అవేమిటంటే...

**1. ఉపవాసం :** కార్తిక సోమవారం నాడు పగలంతా ఉపవాసం ఉండి, సాయంకాలం సమయంలో శివాభిషేకం చేసుకుని, నక్షత్ర దర్శనం అయిన తర్వాత తులసి తీర్థం పుచ్చుకోవాలి. మరునాడు ఉదయం పూజ పూర్తయిన తర్వాత బ్రాహ్మణులకు భోజనం పెట్టి తాను భుజించాలి.

**2. ఏకభుక్తం :** ఉపవాసం చెయ్యటం సాధ్యపడని వారు ఉదయం వేళ యథావిధిగా స్నానం తదితర కార్యక్రమాలు పూర్తి చేసుకుని, బ్రాహ్మణులకు భోజనం పెట్టి తాను కూడా భోజనం చెయ్యాలి. సాయంత్రం వేళ పూజ పూర్తి చేసుకుని తులసి తీర్థం మాత్రమే తీసుకోవాలి.

**3. నక్తం :** పగలంతా ఉపవాసం ఉండి, రాత్రి పూజలు, నక్షత్ర దర్శనం అయిన తర్వాత భోజనం చెయ్యాలి. శక్తి కలిగిన వారు ఉపాహారం తీసుకుని అయినా ఉండవచ్చు.

**4. అయాచితం :** తాము ఏ ప్రయత్నం చెయ్యకుండా ఎవరైనా తమంతట తాముగా పిలిస్తేనే భోజనానికి వెళ్ళి, అక్కడ భోజనం చెయ్యటం అయాచితం అవుతుంది.

**5. స్నానం :** ఏదైనా కారణం వల్ల పైన చెప్పిన ఏవిధమైన విధానంలోనూ సోమవార వ్రతం చెయ్యటం సాధ్యం కాని వారు కనీసం శాస్త్రవిధిగా స్నానం చేసి, పరమేశ్వరుడికి త్రికరణ శుద్ధిగా నమస్కారం చేసుకోవచ్చు.

**6. తిలదానం :** మంత్ర విధానాలు తెలియనివారు కార్తిక సోమవారం రోజున నదీస్నానం చేసి, నువ్వులు దానం చేస్తే సంపూర్ణ సోమవార వ్రత ఫలితాన్ని పొందుతారు.

ఈ ఆరు విధానాల్లో ఏవిధానంలో సోమవార వ్రతం చేసినా పరమేశ్వరుడి అనుగ్రహం పూర్తిగా లభిస్తుంది. ఈ వివరాలన్నీ తెలిసినా కూడా సోమవార వ్రతం చెయ్యకపోతే అతడు కుంభీపాకం, రౌరవం మొదలైన నరక లోకాలకు పోతాడని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ వ్రతాన్ని ఆచరించటం వల్ల అనాథలు, స్త్రీ పురుషులతో సహా సమస్తమైన ప్రజలు

**బుధవారం విష్ణువును అర్చించాలి. నారాయణుని పూజించి, పెరుగన్నం నివేదన చేయాలి.**



# 4వ అధ్యాయం

## కార్తిక దీపారాధన మహిమ



వశిష్ఠ మహర్షి చెబుతున్న కార్తిక వ్రత మాహాత్మ్య విశేషాలు వింటున్న జనకమహారాజు మరింత ఆనందపడుతున్నాడు. మహర్షీ! మీరు చెబుతున్న విషయాలు నాకు దివ్యమైన జ్ఞానాన్ని కలిగిస్తున్నాయి. మీరు చెబుతున్న కొద్దీ ఇంకా వినాలన్న కోరిక కలుగుతోంది. దయచేసి మరిన్ని విషయాలు చెప్పండి. ముఖ్యంగా కార్తికమాస వ్రతాన్ని ఏ సంకల్పంతో చెయ్యాలి? ఎటువంటి దానాలు చెయ్యాలి? ఏ దేవతను ఉద్దేశించి పూజ చెయ్యాలో దయచేసి వివరించండి. అంటూ జనకుడు వశిష్ఠ మహర్షిని ప్రార్థించాడు.

అందుకు వశిష్ఠుడు ఎంతో ఆనందపడి ఇలా చెప్పటం ప్రారంభించాడు. రాజా! కార్తికమాసంలో ఎటువంటి ధర్మకార్యాన్ని అయినా చేయవచ్చు. అందువల్ల లభించే పుణ్యం ఇంత అని చెప్పటం ఎవరికీ సాధ్యం కాదు. ప్రత్యేకంగా కార్తికమాసానికి ఇదీ సంకల్పం అంటూ ఉండదు. కార్తిక వ్రతాన్ని ఆచరించటం వల్ల అన్ని రకాలైన పాపాలు నశిస్తాయి. కార్తిక వ్రతం తొలగించలేని పాపం ఏదీ ఇంకా భూమ్మీద పుట్టలేదు. కార్తికమాసం శివుడికి, విష్ణువుకి ఇద్దరికీ ప్రీతికరమైన మాసం. ఇద్దరికీ ఈ నెల రోజులు పూజ చేయవచ్చు.

కార్తికమాసం సాయంకాలం సమయంలో శివాలయం లేదా విష్ణ్వాలయంలో దీపారాధన చేయటం అనంతమైన పుణ్య ఫలితాలను ఇస్తుంది. ఆవునెయ్యి, నువ్వుల నూనె లేదా నారింజ గింజల నూనెతో దీపారాధన చేసినవారు ధర్మవేత్తలు అవుతారు. ఏదీ దొరకక చివరకు ఆముదంతో దీపారాధన చేసినా అత్యంత పుణ్యవంతులు అవుతారు. దీపారాధన ఏ నూనెతో చేసినా కార్తికమాస సంధ్యాసమయంలో చేసిన దీపారాధన విశేషమైన పుణ్యాన్ని అందిస్తుంది. నలుగురిలో మెప్పు కోసం చేసిన దీపారాధన కూడా ఉత్తమ ఫలితాలను ఇస్తుంది.

### శత్రుజిత్తు కథ

పూర్వం పాంచాల దేశాన్ని పరిపాలన చేస్తున్న మహారాజుకు చాలాకాలం సంతానం కలగలేదు. ఎన్నో యజ్ఞాలు, యాగాలు, దానాలు చేశాడు. అయినప్పటికీ సంతానం కలగలేదు. చివరకు విరక్తి చెంది గోదావరీ తీరంలో తపస్సు చెయ్యటం ప్రారంభించాడు. ఆ సమయంలో పిప్పలాదుడనే మహర్షి అక్కడకు వచ్చాడు. మహారాజు ద్వారా జరిగిన విషయమంతా తెలుసుకుని రాజుని ఊరటపరిచాడు. రాజా! నీది చాలా చిన్న కోరిక. దీనికోసం తపస్సు చెయ్యాల్సిన అవసరం లేదు. శివప్రీతిగా కార్తిక వ్రతం ఆచరించి, బ్రాహ్మణులకు భోజన తాంబూలాలతో సత్కారం చెయ్యి. నిత్యం శివుడి సన్నిధిలో దీపాలు వెలిగించు. ఆ ఫలితంగా నీకు పుత్ర సంతానం కలుగుతుందని చెప్పాడు.

**శుక్లపక్ష చవితి రోజున నాగుల చవితి పర్వదినం పుట్టలో పాలుపోసి, సుబ్రహ్మణ్యేశ్వరుని అర్చించాలి.**



# 8వ అధ్యాయం



## హరినామ స్మరణ ఫలితాలు

వశిష్ఠ మహర్షి చెప్పిన కార్తికమాస వ్రత ఫలితాలను విన్న జనకమహారాజుకు ఎన్నో సందేహాలు కలిగాయి. తన సందేహాలను తీర్చుకోవటం కోసం మహర్షి జనకుడు ఈవిధంగా ప్రశ్నించాడు. మహానుభావా! మీరు చెప్పిన కార్తిక వ్రత ఫలితాలన్నీ శ్రద్ధగా విన్నాను. దీనివల్ల నాకో సందేహం ఏర్పడింది. నదీస్నానం, దీపదానం, ఫలదానం, అన్నదానం వంటి చిన్నచిన్న పనులకే గొప్ప ఫలితాలు కలుగుతాయని, స్వర్గ సుఖాలు కలుగుతాయని, విష్ణులోకంలో నివాసం ఏర్పడుతుందని చెప్పారు. కానీ ధర్మశాస్త్రాలు మాత్రం దుర్మార్గ ప్రవర్తన కలిగినవారి పాపాలు పోగొట్టాలంటే వేదాల్లో చెప్పిన ప్రాయశ్చిత్తాలన్నీ చెయ్యాలని చెబుతున్నాయి. ఎన్నో యజ్ఞాలు, యాగాలు చేస్తే కానీ గొప్ప పుణ్యం రాదని చెబుతున్నాయి. కానీ మీరు మాత్రం కేవలం కార్తికమాస వ్రతం చేసినందువల్లే అన్ని పాపాలు పోయి, చెప్పలేనంత పుణ్యం వస్తుందంటున్నారు. ఇదెలా సాధ్యపడుతుంది? కొద్దిపాటి పుణ్యంతోనే ఇంత గొప్ప ఫలితాలు ఎలా వస్తాయి? మీరేమో సూక్ష్మంలో మోక్షం అన్నట్లుగా చెబుతున్నారు. ఇది సాధ్యమయ్యే పనేనా? ఇందులో ఉన్న రహస్యం ఏమిటి? పెద్ద పర్వతాన్ని వేలికొనతో తొలగించినట్లుగా ఉంది మీరు చెబుతున్న విషయం. వినటానికి బాగుంది కానీ ఆచరణలో ఫలితాన్నిస్తుందా? అగ్ని ప్రమాదంలో పూర్తిగా చిక్కుకున్న వారి మీద దోసెడు నీళ్ళు పోస్తే ఫలితం దక్కుతుందా? ఎన్నో పాపాలు చేసిన వారు ఒక్కసారి కార్తికస్నానం చేస్తే ఫలితం వస్తుందా? మీరు చెబుతున్న పురాణ కథలన్నీ ఇలాగే ఉన్నాయి. ఘోరమైన పాపాలు చేసినవాళ్ళు కూడా చిన్నపాటి కార్తిక మాస వ్రత ఫలితంగా స్వర్గాన్ని పొందుతారా? నాకు కార్తికమాస వ్రతం మీద సందేహం లేదు కానీ చిన్నపాటి ధర్మకార్యానికి అంతగొప్ప పుణ్యం ఎలా వస్తుందో తెలియటం లేదు. దయచేసి నా సందేహాలు తీర్చండి అన్నాడు జనకమహారాజు.

జనకుడు అడిగిన సందేహాలు విన్న వశిష్ఠ మహర్షి చిరునవ్వు నవ్వాడు. రాజా! నువ్వు అడిగిన ప్రశ్నలు సరైనవే. నీ ప్రశ్నలన్నిటికీ సమాధానం చెబుతాను. విను అంటూ వశిష్ఠుడు చెప్పటం ప్రారంభించాడు.

వేదాలు, ధర్మశాస్త్రాలు ఎన్నో ధర్మసూక్ష్మాలు చెబుతాయి. ఇవి మన మనస్సులకు ఒక్కోసారి ఒక్కోవిధంగా అర్థమవుతుంటాయి. గొప్ప పుణ్యాలు చిన్నవి గాను, కొద్దిపాటి పుణ్యాలు పెద్దవిగాను అనిపిస్తాయి. నిజానికి పెద్ద, చిన్న పుణ్యాలనే విభజన గురించి మనం చర్చించాల్సి ఉంది.

**శుక్లపక్ష చతుర్దశి రోజు నుంచి పాషాణ చతుర్దశి వ్రతం ప్రారంభించాలి.**



# 12 వ అధ్యాయం



## కార్తిక ద్వాదశి విశేషాలు

మహారాజా! కార్తికమాసం సోమవారం విశేషాలు విన్నావు. దీపదాన విశేషాలు కూడా తెలుసుకున్నావు. ఇప్పుడు కార్తిక ద్వాదశి విశేషాలు చెబుతాను. విను... అంటూ వశిష్ఠ మహర్షి చెప్పటం ప్రారంభించాడు.

ఓ మహారాజా! కార్తిక సోమవారం నాడు ఉదయాన్నే లేచి, కాలకృత్యాలు తీర్చుకుని, నదీస్నానం చేసి, ఆచమనం చెయ్యాలి. తర్వాత శక్తి కలిగినంతలో బ్రాహ్మణులకు దానం చెయ్యాలి. సాయంకాలం శివాలయానికి గానీ, విష్ణ్వాలయానికి గానీ వెళ్ళాలి. అక్కడ దేవతా పూజ చేసి, నక్షత్రదర్శనం చేసుకోవాలి. ఇంటికివచ్చి భోజనం చెయ్యాలి. ఈవిధంగా చేసినవారికి అన్నివిధాలైన పుణ్యాలు చేసిన ఫలితం దక్కుతుంది.

వశిష్ఠుడు ఇంకా చెబుతున్నాడు. కార్తిక సోమవారం కంటే కార్తికంలో వచ్చే శనిత్రయోదశి వందరెట్లు ఎక్కువ ఫలితాన్నిస్తుంది. కార్తిక పూర్ణిమ దానికంటే వెయ్యిరెట్లు, శుక్ల పాడ్యమి లక్ష రెట్లు, శుక్ల ఏకాదశి కోటిరెట్లు ఫలితాన్నిస్తాయి. వీటన్నిటినీ మించి, చెప్పలేనంత పుణ్యాన్ని ద్వాదశి ఇస్తుంది. ఏదోఒక కారణంగా అయినా సరే కార్తిక శుద్ధ ఏకాదశి రోజున ఉపవాసం ఉండి, మర్నాడు ద్వాదశి రోజున బ్రాహ్మణునికి భోజనం పెట్టినవారు మోక్షాన్ని పొందుతారు. ద్వాదశి రోజున అన్నదానం చేసినవారికి సూర్యగ్రహణ సమయంలో గంగాతీరంలో కోటిమంది బ్రాహ్మణులకు అన్నదానం చేసిన పుణ్యం వస్తుంది. వెయ్యి గ్రహణాల్లో చేసిన పుణ్యం ఒక్క కార్తిక ద్వాదశి రోజు చేసిన అన్నదానం వల్ల కలుగుతుంది. అన్ని తిథులూ పుణ్యాన్ని కలిగించేవే అయినప్పటికి విష్ణుమూర్తికి ప్రీతికరమైన కార్తిక శుద్ధ ద్వాదశి రోజున చేసే ధర్మకార్యాలు లెక్కలేనంత పుణ్యాన్నిస్తాయి.

### ద్వాదశి - దానాలు

కార్తిక శుద్ధ ద్వాదశి రోజున శ్రీహరి నిద్ర నుంచి మేల్కొంటాడు. అందువల్ల ఈ ద్వాదశికి 'హరిబోధిని ద్వాదశి' అని పేరు వచ్చింది. ఈ ద్వాదశి రోజున కనీసం ఒక్క బ్రాహ్మణుడికైనా భోజనం పెట్టినవారికి జీవించినంత కాలం అన్ని సుఖాలు కలుగుతాయి. ద్వాదశి రోజున పెరుగు, అన్నదానం చెయ్యటం విశేషమైన పుణ్యఫలితాలను ఇస్తాయి. ప్రత్యేకంగా ద్వాదశి రోజున శక్తి కలిగిన వారు ఆవు కొమ్ములకు బంగారు తొడుగులు, కాళ్ళకు వెండి డెక్కలు చేయించి, దూడతో కలిపి బ్రాహ్మణులకు దానం చేస్తారో వారికి ఆ ఆవు శరీరం మీద ఎన్ని వెంట్రుకలు ఉన్నాయో అన్ని వేల సంవత్సరాలు స్వర్గంలో ఉండే అర్హత లభిస్తుంది.

**కృష్ణపక్ష నవమినాడు వెండి లేదా రాగి కలశంలో నీరుపోసి పండితులకు దానం ఇవ్వాలి.**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kartika+Puranamu**

* * *